క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే జోగులు పరామర్శ



శ్రావణి తండ్రి బాబ్జి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కంబాల

పాయకరావుపేట: మండలంలో మంగవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకురాలు అడపా శ్రావణి (రమ్య)కుటుంబ సభ్యులను నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంబాల జోగులు పరామర్శించారు. శ్రావణి తండ్రి బాబ్జి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు బాబ్జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పాయకరావుపేట, నామవరం పీఏసీఎస్‌ల మాజీ చైర్మన్లు దేవవరపు రాజేష్ ఖన్నా, కేకేఆర్ఎస్ సుందరీలత, పులి సీతారత్నం, మధు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న దగ్గుపల్లి సాయిబాబా

పాయకరావుపేట: అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ సీపీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో దుర్గాలమ్మ చెట్టు వద్ద స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతోను, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జగతా శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన



మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న పోలీసు సిబ్బంది

పాయకరావుపేట: శక్తి యాప్‌ను మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేయించడంపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ జి.అప్పన్న తెలిపారు. దీనిలో భాగంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఇక్కడ విద్యార్థినులకు అవగాహన కల్పించి, మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించారు. ఈవ్‌టీజింగ్ విషయాలపైనా అవగాహన కల్పించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



పైపులైన్ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ నూకరాజు

మునగపాక: మండలంలోని వాడ్రాపల్లిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు తెలిపారు. గ్రామంలో కొద్ది రోజులుగా దెబ్బతిన్న పైపులైన్లను ఆయన సోమవారం పరిశీలించారు. సంబంధిత సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. పంచాయతీ పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

మృతుల కుటుంబాలకు తక్షణ సాయం



మృతురాలు పురం పాప కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న తహసీల్దారు తిరుమలబాబు

కోటవురట్ల: బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తహసీల్దారు తిరుమల బాబు సోమవారం తక్షణ సాయం అందజేశారు. కైలాసపట్నంలోని మృతురాలు పురం పాప, మృతులు అప్పికొండ తాతబాబు, సంగరాతి గోవిందు, గుంపిన వేణుబాబు, రాజుపేటకు చెందిన దాడి రామలక్ష్మి, చౌడువాడకు చెందిన శానాపతి పైడియ్యానాయుడు కుటుంబ సభ్యులకు రూ.5 వేల చొప్పున దహన సంస్కారాలకుగాను తక్షణ సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జానకి శ్రీను పాల్గొన్నారు.


అధ్వానంగా గ్రామీణ రోడ్లు



రాళ్లు తేలిన పాటిపల్లి మోడల్ స్కూల్ రోడ్డు



నాగులాపల్లి నుంచి తోటాడ త్రిమూర్తుల ఆలయానికి వెళ్లే రహదారి



వాడ్రాపల్లి నుంచి తిమ్మరాజుపేటకు వెళ్లే రహదారి

- పక్కా రోడ్లకు నోచుకోని వైనం
- అమలు కాని కూటమి హామీలు
- రాకపోకలు సాగించేందుకు అవస్థలు

మునగపాక: ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే రహదారులను అభివృద్ధి చేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చిన కూటమి పాలకులు ఇప్పుడు నిమ్మకు నీరుత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. సంక్రాంతి నాటికి గోతులు లేని రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామంటూ ప్రగల్భాలు పలికి పత్తా లేకుండా పోయారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఇంతవరకు రహదారుల అభివృద్ధిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతిపాదనలు చేసిన రహదారులను ఇంతవరకు అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. దాంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు.

నరకప్రాయంగా వాడ్రాపల్లి-తిమ్మరాజుపేట రోడ్డు..

మండలంలోని వాడ్రాపల్లి, తిమ్మరాజుపేట గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉండేలా గతంలో విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావు గ్రావెల్ రహదారి నిర్మించారు. ఈ రోడ్డు మార్గం ద్వారా ఇరుగ్రామాల ప్రజలకు రాకపోకల సమస్య ఉండకుండా ఉండేలా రహదారి నిర్మించారు. రోడ్డు పొడవునా రైతుల నుంచి కొంతమేర భూమిని సేకరించి గ్రావెల్‌తో రహదారి సదుపాయం కల్పించారు. ఏళ్లు గడుస్తున్నా పక్కారోడ్డుకు నోచుకోలేదు.

రాళ్లుతేలిన పాటిపల్లి మోడల్ స్కూల్ రోడ్డు...

మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. రోడ్డంతా శిథిలావస్థకు గురైంది. రహదారిపై రాళ్లు తేలిపోవడంతో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థులతోపాటు ఇతర అవసరాలపై రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారు. పరవాడ, రాజుపేట, కాకరాపల్లి, పాటిపల్లి తదితర గ్రామాలకు మోడల్ స్కూల్ మీదుగా రాకపోకలు సాగించేవారు ఈ రోడ్డు దుస్థితిని చూసి ఆందోళనకు గురవుతున్నారు.

అధ్వానంగా నాగులాపల్లి-తోటాడ రోడ్డు...

మండలంలోని నాగులాపల్లి నుంచి తోటాడ మీదుగా పరవాడతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉండేలా గ్రావెల్ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు కూడా విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావు హయాంలో రైతుల నుంచి భూములు సేకరించి గ్రావెల్ రోడ్డుగా మార్చారు. తోటాడ పరిసర ప్రాంతాల ప్రజలు నాగులాపల్లిలోని కో-ఆపరేటివ్‌కు వచ్చేందుకు సుదూర ప్రయాణం చేస్తున్నారని, దీంతో సమయం వృథా అవుతుందని గుర్తించిన ఆయన గ్రావెల్‌తో రహదారి నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు పక్కా రోడ్డు లేదు. దీంతో వర్షాకాలంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పక్కా రోడ్డు నిర్మించాలి



నాగులాపల్లి నుంచి తోటాడ త్రిమూర్తుల ఆలయానికి గతంలో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. విశాఖ డెయిరీ నుంచి భూమి సేకరించి గ్రావెల్ రోడ్డు నిర్మించారు. తోటాడ పరిసర గ్రామాలకు ఇది అనువుగా ఉండేది. పక్కా రోడ్డు నిర్మించి ఇబ్బందులు లేకుండా చూడాలి. – మద్దాల వీరునాయుడు, ఎంపీటీసీ, సిరసపల్లి

కూటమి హామీ నెరవేర్చలేదు



గతంలో వైఎస్సార్‌సీపీ హయాంలో పలు రహదారుల అభివృద్ధి జరిగింది. ఎన్నికల ముందు కూటమి అధికారంలోకి వస్తే రహదారులను అభివృద్ధి చేస్తామంటూ ఇచ్చిన హామీ అమలు చేయలేదు. వాడ్రాపల్లి నుంచి తిమ్మరాజుపేట వరకు ఉన్న గ్రావెల్ రోడ్డు అధ్వానంగా ఉంది. పక్కారోడ్డుకు చర్యలు తీసుకోవాలి.

-కాండ్రేగుల జగన్, ఉప సర్పంచ్, తిమ్మరాజుపేట

ప్రభుత్వానికి ప్రతిపాదనలు

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. గతంలో కొత్త రహదారుల నిర్మాణాలకు నాటి అధికారులు ప్రతిపాదనలు పంపించారు. నాగులాపల్లి నుంచి తోటాడ, వాడ్రాపల్లి నుంచి తిమ్మరాజుపేట, పాటిపల్లి మోడల్ స్కూల్‌కు వెళ్లే రహదారుల అభివృద్ధికి సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

-గులామ్, మండల ఇంజినీరింగ్ అధికారులు

మృతులకు రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు



కేజీహెచ్‌లో బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

మహారాణిపేట(విశాఖ): కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా పేలుడులో చనిపోయిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ప్లాస్టిక్ సర్జరీ వార్డులో చికిత్స పొందుతున్న వారిని సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమన్నారు. క్షతగాత్రులకు ప్రమాద తీవ్రతను బట్టి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షలు అందించాలన్నారు. అనంతరం వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలతో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న సర్పంచ్ సత్యనారాయణ



మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ చంద్రశేఖర్

ఎస్.రాయవరం: సమస్యలు పరిష్కారానికి గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ తెలిపారు. మండలంలో సోమవారం గ్రామసభలు నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. తిమ్మాపురంలో తక్షణం చేపట్టాల్సిన పనులపై తీర్మానాలు చేశారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

పాయకరావుపేట: మండలంలో గ్రామసభలు నిర్వహించామని ఈవోపీఆర్డీ సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మునగపాక అభివృద్ధికి సహకరించాలి



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ అప్పారావు,పెద్దలు

మునగపాక: గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిలో భాగంగా సోమవారం పలు పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి గ్రామ పెద్దలు నివాళులర్పించారు. దాడి ముసిలినాయుడు, టెక్కలి పరశురామ్, పెంటకోట సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవింద పాల్గొన్నారు.

యూకలిప్టస్ తోట దగ్ధం

అచ్యుతాపురం రూరల్: మడుతూరులో మోటూరు త్రినాథ్ స్వామికి చెందిన యూకలిప్టస్ తోట దగ్ధమైంది. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మడుతూరు రెవెన్యూ గ్రామ సర్వే నంబరు 242 సుమారుగా ఎ.1.50 సెంట్లు యూకలిప్టస్ తోటలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అగ్నిమాపక దళం సకాలంలో వచ్చి మంటలను అదుపు చేసింది. అధికారులు పూర్తి విచారణ చేపట్టి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి



అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఫైర్ ఆఫీసర్ రాంబాబు, సిబ్బంది



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న స్థానికులు

యలమంచిలి రూరల్: వచ్చే వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యలమంచిలి విపత్తులు, అగ్ని మాపక కేంద్రం అధికారి డి. రాంబాబు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను ఆయన సోమవారం తన కార్యాలయంలో ప్రారంభించారు. శకటానికి జెండా ఊపి, పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కి కాల్ చేయాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా పెట్రోలు బంకులు, షాపింగ్ మాల్స్, పరిశ్రమలు, జన సమూహ ప్రదేశాలు, విద్యా సంస్థల్లో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు పాటించాల్సిన తక్షణ రెస్క్యూ చర్యలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అమరులైన ఫైర్ సిబ్బందికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక ఫైర్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

చోడమాంబిక అమ్మవారికి సారె ఊరేగింపు



చోడమాంబిక అమ్మవారికి సారె ఊరేగింపు చేస్తున్న చోడపల్లి గ్రామస్తులు

అచ్యుతాపురం రూరల్: చోడపల్లి చోడమాంబిక పండగ సందర్భంగా సోమవారం గ్రామస్తులు సారె అమ్మవారికి సమర్పించారు. చోడపల్లి, మోసయ్యపేట, అచ్యుతాపురం, రామన్నపాలెం, కొత్తూరు మోసయ్యపేట చుట్టు పక్కల గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం చోడమాంబిక పండగను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. భక్తులు వేకువజాము నుంచి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పసుపు కుంకుమ, పండ్లు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించుకుంటారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా, విద్యుత్ దీపాలంకరణతో అమ్మవారికి ప్రత్యేక ఊరేగింపు నిర్వహిస్తారు.



గణపర్తిలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

మహనీయుడు అంబేడ్కర్

- రిజర్వేషన్ వల్లే తకు మంత్రి పదవి
- హోం మంత్రి అనిత
- వాడవాడలా జయంతి వేడుకలు



నక్కపల్లి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న హోం మంత్రి అనిత



ఎస్.రాయవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగులు



నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కాసులమ్మ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ డీజీపీ సునీల్‌కుమార్

నక్కపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నక్కపల్లి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి హోం మంత్రి వంగలపూడి అనిత, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కే వెంకటేష్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ మహనీయుడు కల్పించిన రిజర్వేషన్ వల్లే తాను మంత్రి పదవిని అలంకరించానని అనిత పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ గోసల కాసులమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. వేంపాడు, చినదొడ్డిగల్లు, దేవవరం, ఉద్దండపురం నెల్లిపూడి, గొడిచర్ల, తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, గొర్ల నర్సింహమూర్తి, బలరామరాజు, పీ పాపారావు, పీ వెంకటేష్, బీ రాజు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోసూరు శ్రీను, వేగేశ్న చంటి, దళిత నాయకులు బూర్తి ఏసయ్య, కుంచ మధు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఎస్.రాయవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు కొణతాల శ్రీనివాసరావు, జిల్లా జనరల్ కార్యదర్శి ఎస్ఏఎన్ మధువర్మ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సర్వసిద్ధిలో అంబేడ్కర్ విగ్రహం ప్రారంభం..

దళితవాడలు పంచాయతీలుగా మారినప్పుడే నిజమైన అభివృద్ధి అని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అనేవారని అంబేడ్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకుడు, మాజీ డీజీపీ సునీల్‌కుమార్ తెలిపారు. సర్వసిద్ధి గ్రామంలో దళిత నాయకులు మలిజెట్టి అప్పలకొండ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. ఏఐఎం సభ్యుల ఆధ్వర్యంలో జై భీమ్ నినాదాలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

ఎస్.రాయవరంలో భారీ ర్యాలీ..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని దళిత సంఘ నాయకులు, మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం అగ్రహారం పాఠశాలలో గ్రామస్తులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కొరుప్రోలులో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి, సీఐ జి.రాంబాబు స్థానికులు పుట్టా సుధాకర్, పోలినాటి రాజు, వెదుళ్ల బంగారి, సియ్యాదుల షడ్రక్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

మునగపాక: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. మునగపాక సంతబయిలు, దళితవాడలోని అంబేడ్కర్ విగ్రహాలకు ప్రసాద్‌తోపాటు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా దళిత విభాగం అధ్యక్షుడు పిల్లి అప్పారావు, కోనపల్లి రామ్మోహనరావు, రాజాన బుజ్జిబాబు, అలంక ప్రకాశరావు, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి రాము, దిమ్మల శివ, నూకరాజు, బీలా శివ పాల్గొన్నారు. గణపర్తిలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను, వంట సామగ్రిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అందజేశారు. సర్పంచ్ చదరం నాయుడు, కాళ్ల చంద్రమోహన్ పాల్గొన్నారు. వెంకటాపురంలో సర్పంచ్ సుందరపు తాతాజీ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ సుందరపు కనకప్పారావు, కడియం అనురాధ, మాలతి పాల్గొన్నారు. మునగపాకలో కూటమి నేతలు దాడి ముసిలినాయుడు, దొడ్డి శ్రీనివాసరావు, కర్రి సాయికృష్ణ, టెక్కలి పరశురామ్, పెంటకోట విజయ్, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మునగపాక: స్థానిక బీసీ కాలనీలో సోమవారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ రాజాన బుజ్జిబాబు, బీచ్ బాయ్స్ ఆధ్వర్యంలో కోలాటం, బుర్రకథ, రంగులరాట్నం, సినీ హీరోల డూప్ సాంగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించేందుకు గ్రామస్తులు తరలివచ్చారు.

అచ్యుతాపురం రూరల్: స్థానిక ఎస్‌బీఐ ఎదురుగా అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు తట్టా రాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఆర్ రాహుల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అచ్యుతాపురంలో అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. దుప్పితూరులో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఉప్పవరంలో మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనువాసరావు, ఉప సర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. సీపీఎం నాయకులు రొంగలి రాము, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు, కూండ్రపు సోమునాయుడు పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్ (బాబి), పంచాయతీ ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, నాయకులు కేశనకుర్తి సత్తిబాబు, కోనేటి పద్మారావు, పంచాయతీ మెంబరు కొప్పిశెట్టి మోహన్ పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

యలమంచిలి రూరల్: పట్టణంలోని దిమిలి రోడ్డు కూడలి, కట్టుపాలెం, సోమలింగపాలెం గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు, ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి పిల్లా గోవింద అయ్యలనాయుడు, కర్రి నాయుడు, పందూరు గోవిందరావు, రాము, నాగేష్, ఆనంద్, నాయుడు పాల్గొన్నారు. నెహ్రూనగర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం జరిగింది. గొంపాని అప్పారావు, ఈరిగిల చంటి, గణేష్, బాలు, హరి, అప్పారావు, నాగార్జున, ఈశ్వర్రావు, కిశోర్ పాల్గొన్నారు. జేసీఆర్ లా చాంబర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి న్యాయవాది, అనకాపల్లి జిల్లా దళిత సేవా సేన అధ్యక్షుడు జేసీ రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. న్యాయవాది రాజ్యలక్ష్మి, ఏ రవికుమార్ పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిటు మండల కార్యదర్శి చింతకాయల శివాజీ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు, ఐద్వా జిల్లా నాయకురాలు పిల్లి మాణిక్యం, యూటీఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఎల్లయ్యబాబు, సిటు మహిళా నాయకులు పిల్లి జానకి, శశికళ పాల్గొన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ ప్రసాదరాజు, వార్డు కౌన్సిలర్లు అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వర్రావు, అర్రెపు గుప్తా, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



యలమంచిలిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్



మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కమిషనర్ ప్రసాదరాజు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు